## <u>చేనేత కార్మికుల సవిస్తారమైన సంక్షేమ పథకాలు</u>

ఈ స్కీములోని భాగాలు:

1) ఆరోగ్య భీమా పథకం

ఇది 2007–08, 2008–09 రెండు సంవత్సరములు అమలు చేయబడుతుంది.

2) మహాత్మా గాంధీ బునకర్ భీమా యోజన

ఇది 5 సంత్సరాలు అమలు చేయబడుతుంది.

(2007–08 నుండి 2011–2012)

## <u>ఆరోగ్య భీమా పథకం</u>

అమలు చేయు సంస్థ: ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.

ఉద్దేశ్యము: ఈ ఆరోగ్య భీమా పథకం ద్వారా చేనేత కార్మికులకు దేశంలోని అత్యున్నతమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు కల్పించడం. ఈ పథకంలో చేనేత కార్మికులే కాకుండా వారి భార్యలు, ఇద్దరు పిల్లలకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపచేస్తారు. ఈ పథకం ద్వారా ముందుగా ఉన్న జబ్బులకి మరియు క్రొత్తగా వచ్చిన వాటికి వర్తింపచేస్తూ ఓపిడి ఖర్చులకి కూడా చాలా భాగం విభజించి ఇవ్వబడినది. అనుబంధ వృత్తులలోని కార్మికులు అయిన పడుగు చేసేవారు, నూలు చుట్టేవారు, అద్దకం వేసేవారు, అచ్చుకొట్టేవాళ్ళు, ఫినిషింగ్ చేసేవారు, గంజి పెట్టేవారు, జాళ్ళు తయారు చేయివారు, జాకార్డు కార్డులు కొట్టేవారు అందరూ కాడా ఈ పథకానికి అర్హులే.

**ఫండింగ్ పాటర్న్ (ప్రీమియం కట్టు పద్దతి)**

1) భారత ప్రభుత్వం ద్వారా ఇచ్చు డబ్బు రూ.642.41/- వార్షికం
2) చేనేత కార్మికుల ద్వారా / రాష్ట్ర ప్రభుత్వం రూ.139.13/- వార్షికం.

(రూ.139.13-50 పైసలు చేనేత కార్మికులు = రూ. 89.13 పైసలు రాష్ట్ర ప్రభుత్వం )

**<u>లాభాలు:</u>**

సంవత్సరానికి ఒక కుటుంబానికి పరిమితి రూ.15,000/-

**ఒక కుటుంబానికి సబ్ లిమిట్స్:**

ప్రసూతికి (ఒక్కొక్క కాన్పుకి) ఇద్దరు పిల్లల వరకూ రూ.2,500/-

పంటి వైద్యానికి రూ.250/-

కంటి వైద్యానికి రూ.75/-.

కంటి అద్దాలకి రూ.250/-

హాస్పట లైజేషన్ కి రూ.4,000/-

ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, సిద్ధ హస్పటల్ ఖర్చు రూ.4,000/-

బేబి కవరేజ్ రూ.500/-

ఓపిడి ఖర్చుల నిమిత్తం రూ.7,500/-

# <u>మహాత్మాగాంధీ బునకర్ భీమా యోజన</u>

భారత ప్రభుత్వము ఇదివరకు అనగా 2003 వ సంవత్సరము డిసెంబరు నెలలో బునకర్ బీమా యోజనను జనశ్రీ బీమా మరియు అదనపు గ్రూపు ఇన్సూరెన్స్ పథకముల కలయికతో ప్రవేశపెట్టియున్నది. ఈ పథకము లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషను వారి సహకారంతో అమలు జరుగుచున్నది.

2005–06 సంవత్సరము నుండి బునకర్ బీమా యోజనను "మహాత్మగాంధీ బునకర్ బీమా యోజన" (ఎమ్.జి.బి.బి.వై) పేరుతో అమలు చేయుచున్నారు.

**<u>ఉద్దేశ్యము:-</u>**

సహజ మరియు ఆకస్మిక మరణములు సంభవించినపుడు మరియు పాక్షిక లేదా పూర్తి అంగవైకల్యము సంభవించినపుడు అధిక బీమా సౌకర్యము మరియు అధిక బీమా మొత్తము చేనేత కార్మికులకు కల్పించుటకు ఈ మహాత్మాగాంధీ బునకర్ బీమా యోజన మౌలిక ఉద్దేశ్యము.

**<u>అర్హత:-</u>**

ఈ పథకము క్రింద లబ్ది పొందుటకు చేనేత కార్మికుడు ఈ దిగువ తెల్పిన నియములు పాటించవలసియున్నది.

1. చేనేత కార్మికుడు తన ఆదాయములో చేనేత ద్వారా కనీసం 50 శాతము ఆదాయము సంపాదించు చుండవలెను.
2. 18 మరియు 59 సంవత్సరముల మధ్య వయస్సు గల చేనేత మహిళ లేదా పురుషుడు ఈ పథకములో చేరుటకు అర్హులు. (వయో నిర్ధారణ నిమిత్తం స్కూలు సర్టిఫికేటు / ఓటరు లిస్టు / ఎన్నికల ఫొటో గుర్తింపు కార్డు ఆధారంగా తీసుకోవాలి.
3. సంవత్సరములో 180 దినాలు సంఘమునకు పని చేసియున్న సహకార రంగ చేనేత కార్మికులు ఈ పథకము క్రింద లబ్దిపొందుటకు అర్హులు.

4. సహకారేతర చేనేత కార్మికులు అర్హత ప్రమాణములు పాటించుచున్నట్లుగా చేనేత జౌళి శాఖ ధృవీకరణ పత్రమును పొంది ఈ పథకములో చేరవచ్చును.

5. రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థలోని చేనేత కార్మికులు కూడా అర్హులు.

<u>ప్రయోజనాలు:-</u>

1. సభ్యుడు మరణించిన సందర్భములో భీమా మొతము రూ. 60,000 లు నామినీకి చెల్లింపు.

2. సభ్యుడు ప్రమాదవశాత్తు మరణించినచో లేక ప్రమాదం వలన పాక్షిక / సంపూర్ణ అంగవైకల్యము సంభవించినచో యీ దిగువ తెల్పిన విధంగా భీమా సౌకర్యము కలదు.

| | **సంఘటన** | | **మొత్తం (రూ. లు)** |
|---|---|---|---|
| **1.** | ప్రమాదవశాత్తూ మరణం | .... | 1,50,000□00 |
| **2.** | ప్రమాదవశాత్తూ సంపూర్ణ అంగవైకల్యం | .... | 1,50,000□00 |
| **3.** | పాక్షిక అంగవైకల్యం | .... | 75,000□00 |

<u>వార్షిక రుసుము</u>

సభ్యుని వార్షిక రుసుము రూ.330/- లు దిగువ తెల్పిన వంతులవారీగా చెల్లింపు జరుగును.

| | | | |
|---|---|---|---|
| 1. | చేనేత కార్మికుని వాటా | ..... | రూ. 80.00 |
| 2. | కేంద్ర ప్రభుత్వ వాటా | .... | రూ.150.00 |
| 3. | లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వాటా | .... | రూ.100.00 |
| | | | -□-□-□-□-□-□-□-□-□-□- |
| | | | రూ.330.00 |
| | | | -□-□-□-□-□-□-□-□-□-□- |

చేనేత కార్మికుడు చెల్లించుచున్న రూ.80/- ప్రీమియమ్ నుండి రాష్ట్ర ప్రభుత్వం రూ.40/- భరించడానికి గాను ఉత్తర్వులు జారీ చేసినది.

<u>నిర్వహణ విధానాలు:-</u>

ఈ పథకము ప్రతి సంవత్సరము రెన్యువల్ చేయదగినది. ప్రీమియం చెల్లించవలసిన తేదీలోగా సభ్యుడు ప్రీమియం చెల్లించినచో రెన్యువల్ జరుగును. సంవత్సరమునకొకసారి సంవత్సర ప్రీమీయం మొత్తము లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసియున్నది. రాష్ట్ర చేనేత జౌళి శాఖ సంచాలకులు మరియు జిల్లాలోని చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు ఈ పథకము అమలు చేయుటకు నోడలు ఏజెన్సీగా వ్యవహరిస్తారు.

ఒకసారి వార్షిక ప్రిమియమ్ చెల్లించిన తరువాత ఎట్టి పరిస్థితులోను తిరిగి వాపసు చేయబడదు.

ప్రతి సంవత్సరము ఎక్కువ మంది సభ్యులకు రెన్యువల్ చేపట్టవలెను.

లబ్ధిదారుడు తనవంతు వార్షిక ప్రీమియంతో పాటు అప్లికేషను కమ్ నామినేషను ఫారం పూరించి నోడలు ఏజెన్సీకి పంపించవలసియున్నది. సభ్యుడు స్వయంగా ధృవీకరించు పత్రము సరిపోతుంది. మెడికల్ సర్టిఫికేట్ అవసరం లేదు. ధరఖాస్తుల పరిశీలనానంతరము అర్హులైన సభ్యుల జాబితా తో బాటు ప్రీమియంను నోడలు ఏజేన్సీ లైఫ్ ఇన్సూ రెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి పంపించును.

సభ్యుల పేర్లు మరియు ప్రీమియంతో సహా లైఫ్ ఇన్సూ రెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికిచేరిన తరువాత ఎల్.ఐ.సి., వారు గుర్తింపు కార్డులు ఇచ్చెదరు.

సభ్యునికి మరణం లేదా అంగ వైకల్యం సంభవించినపుడు మరణ ధృవీకరణ పత్రం / పోస్టు మార్టం నివేదిక నామినీ / లబ్దిదారుడు తన క్లైయిమును నిర్ణీత ఫారముతో బాటు సంబంధిత రుజు పత్రములు అనగా మెడికల్ సర్టిఫికేట్ / డిశార్జి సర్టిఫికేటు మరియు ఇతర సంబంధిత పత్రములు జతపర్చి నోడలు ఎజెన్సీ ద్వారా ఇన్సూ రెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి 15 రోజులలోగా పంపించవలసియున్నది. క్లైయిము తాలుకు మొత్తము ఖాతా చెల్లింపు ద్వారా చెక్కు రూపేణా నామినీ / లబ్దిదారునికి 30 రోజులలోగా లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే చెల్లించబడును.

**అదనపు ప్రయోజనాలు:-**

మహాత్మాగాంధీ బునకర్ భీమా యోజన క్రింద నమోదయిన సభ్యుని కుటుంబములో 9 వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు విద్య నభ్యసించు పిల్లలలో ఇద్దరికి మాత్రము “శిక్షా సహయోగ్ యోజన” క్రింద విద్యార్థికి మూడు నెలలకు ఒక్కంటికి రూ.300/- లు చొప్పన స్కాలర్ షిప్ సమకూర్చబడుతుంది. జూన్ నుండి మే వరకు గల ఎకడమిక్ సంవత్సరము నకు ఈ స్కాలర్ షిప్ వర్తించును. గరిష్టముగా 4 సంవత్సరముల వరకు లేదా ఇంటర్మీడియట్ 2వ సంవత్సరము పూర్తి అయ్యేవరకు స్కాలర్ షిప్ యివ్వబడును.

**ఈ క్రింది సందర్భాలలో భీమా సౌకర్యము వర్తించదు:-**

1. ఉద్దేశ్యపూర్వకంగా అవయవాలు పోగొట్టుకున్నా, ఆత్మహత్య చేసుకొన్నా, మత్తు పానీయాలు సేవించి నపుడు మరణము సంభవించినా, ప్రాణ హాని చేయు పదార్థములు భుజించినపుడు, పిచ్చి ఉన్నా,
2. దోపిడి చేయుచున్నపుడు తగిలిన గాయాలకు, పోట్లాడుతున్నపుడు, సాహసకృత్యాలు అయిన కొండలు ఎక్కుట, కార్ల పందెములలో పాల్గొన్నపుడు.
3. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్నపుడు.

-----